# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 18 | జూన్ | 2024 | పేజీలు : 10




### భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్న కలెక్టర్ పి. ప్రావీణ్య



8 లో

# భక్తి శ్రద్ధలతో బక్రీద్





హనుమకొండ

సూర్య ప్రతినిధి, జూన్ 17, మేజర్ న్యూస్ : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని సోమవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే ఈద్గా లకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా మత పెద్దలు బక్రీద్ ప్రత్యేకతలు, అల్లా సందేశాన్ని వినిపించారు. ఇబ్రహీం త్యాగ నిరతిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రార్థనల అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పలువురుప్రజాప్రతినిధులు కూడా ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఖబ్రస్థాన్ వద్ద పూర్వీకుల సమాధులపై పుష్పాలు చల్లి నివాళి అర్పించారు.

## ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట

అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

ఈద్గాలో మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక ప్రార్థనలు



8 లో

## నిందితులను కఠినంగా శిక్షిస్తాం

ప్రభుత్వం తరపున కుటుంబానికి భరోసా

తక్షణ సాయంగా రూ.75వేల అందజేత

ఇలాంటి ఘటనలపై పోలీసు శాఖ వెంటనే స్పందించాలి

గంజాయి తాగే వారిపై పోలీసులు నిఘా ఉంచాలి

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

గత ప్రభుత్వంలో బాధితులకు మొండిచేయి

ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

3 లో



### ప్రాణాలు పోతున్న తాడిచెర్లలో ఆగని అక్రమ మట్టి తవ్వకాలు

అనుమతులు లేకుండా జెసిబిలతో కొల్ల కొడుతున్న వైనం

పట్టించుకోని ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు



2 లో

### అంతర్జాతీయ వేద జ్యోతిష సమ్మేళనంకు ఆహ్వానం

జ్యోతిషవాస్తు బ్రహ్మ శ్రవణ్ శాస్త్రికి దక్కిన అవకాశం



2 లో

# నిందితులను కఠినంగా శిక్షిస్తాం

మరిపెడ, జూన్ 17,మేజర్ న్యూస్(సూర్య): మియాపూర్ ఘటనలో బాలికను కొల్పోన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని, మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలు అమానుషమని వీటిపై సీఎం రేవంత్ రెడ్డితో సమీక్ష జరిపి కట్టు దిట్టమైన చర్యలు చేపడాతామని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బాలికను అతి కిరాతకంగా చంపిన నిందితులెవరైన కఠినంగా శిక్షిస్తామని, ఇప్పటికే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు కేసు సంబంధించి విచారణ త్వరగా జరపాలని,తుది నివేదిక రెండు రోజుల్లో సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సోమవారం ఆమె మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని మియాపూర్ ఘటన బాధిత కుటుంబాన్ని ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్ లతో కలిసి పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం భరోసాగా ఉంటుందని, పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేయాలని ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పదిహేను రోజుల క్రితం మియపూర్ వద్ద ఈ ప్రాంత కుటుంబానికి చెందిన బాలిక షాపునకు విగతజీవిగా మారిందని, బాలికపై జరిగిన దుశ్చర్యను ఖండించారు.ఇలాంటి సమయాల్లో పోలీసులు వెంటనే స్పందించాలని, గస్తీ పెంచి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఘటన జరిగి ఇన్ని రోజులైనా పోలీసులకు ఆధారాలు దొరకపోవటం శోచనీయమన్నారు. క్లుస్ దొరకలేదని రంగారెడ్డి జిల్లాకు చెందిన పోలీసులు తెలపటం సరికాదని, ఇలాంటి ఘటనలు జరిగినపుడు పోలీసు శాఖ వెంటనే స్పందించాలని సూచించారు. మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలకు గంజాయి, డ్రగ్స్ కారణమని, సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారన్నారు.గంజాయి బ్యాచ్ లు గ్రామాలైనా, పట్టణాలైన గుర్తించి వారిపై నిఘా ఉంచాలన్నారు. ఒంటరిగా ఉన్న బాలికలు, మహిళలపై కొంత మంది చేస్తున్న ఈ దుశ్చర్యలకు కేవలం గంజాయి, డ్రగ్స్ కారణమని, ఇలాంటి ఘటనలు మళ్లి జరగకుండా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో మూడు చోట్ల జరిగిన ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. ఇప్పటికే రంగారెడ్డి కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశామని, ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు లభించకపోవటంతో పూర్తి స్థాయిలో ఘటనకు సంబంధించి వివరాలు తెలియరాలేదన్నారు.

### బాధిత కుటుంబానికి అండ..

బాధిత కుటుంబంలో తండ్రికి ఉపాధి అవకాశం, ఇంటి నిర్మాణం, కుమారుడికి మంచి విద్య, కుటుంబ పోషణకు ఆర్థిక చేయూత అందిస్తామన్నారు. ఇలాంటి చర్యలు జరగకుండా సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని, మహిళలను గౌరవించుకోవటం, రక్షించుకోవటం అందరి బాధ్యత అన్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. హత్యకు సంబంధించి ఎలాంటి తుది నివేదిక రాలేదని, పోస్టుమార్టం నివేదిక రాగానే హత్యకు సంబంధించి సహాయం ప్రభుత్వం నుంచి అందిస్తామన్నారు. తక్షణ సాయంగా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ముగ్గురం కలిసి రూ.50వేలు, మహిళా సంక్షేమ అధికారిణిలు మహబూబాబాద్ తరపున రూ.25వేలు అందించామన్నారు. ఈ కేసుకు సంబంధించి మియాపూర్ పోలీసులు తండాకు వస్తున్నారని, త్వరలోనే అన్ని వివరాలు తెలుస్తాయన్నారు.

### గత ప్రభుత్వంలో బాధితులకు మొండిచేయి
### : ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

గత బీఆర్ఎస్ పాలనలో గిరిజన, దళిత వర్గాల్లో అఘాయిత్యాల పాలైన బాధితులు, వారి కుటుంబ సభ్యులను పట్టించుకోలేదని, గత పాలనలో బడుగు బలహీలను ఎలాంటి ఆర్థిక చేయూత అందించలేదని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్య డా. రాంచంద్రునాయక్ ఆరోపించారు. గతంలోనూ మరిపెడ మండలంలో ఓ మైనర్ పై జరిగిన ఘటనలోనూ అప్పటి ములుగు ఎమ్మెల్యే, ప్రస్తుత మంత్రి సీతక్క స్పందించినంతగా కూడా గత పాలకులు స్పందించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికి పేదల, బాధితుల పక్షాణ నిలబడుతుందని, నేడు మియాపూర్ లో బాలికపై జరిగిన ఘటనకు అంతా చింతిస్తున్నామన్నారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సీఎం రేవంత్ రెడ్డి గంజాయి, మత్తు, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నారన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో మత్తు పదార్థాల వాడకం ఎక్కువైందని, నాటి ప్రభుత్వం బాలలను కులవృత్తుల వైపునకు మళ్లిస్తే నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాలలను విద్యా బుద్ధులు నేర్పటం వైపు అడుగులు వేయిస్తోందన్నారు. విద్యతోనే వికాసం పెరిగి ఇలాంటి దుశ్చర్యలు తగ్గుముఖం పడతాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికి పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా ఉంటూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. ఈ బాధిత కుటుంబానికి అన్ని విధాల తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నూకల నరేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, మరిపెడ మాజీ సర్పంచ్, జిల్లా నాయకులు పానుగోతు రాంలాల్, నాయకులు కోట వెంకట్ రెడ్డి, నూకల శ్రీరంగా రెడ్డి, గండి భద్రయ్య, గుగులోత్ విజయ్, అనీల్, ఒంటికొమ్ము దేవేందర్ రెడ్డి, సోమయ్య, కుడితి నర్సింహా రెడ్డి, నరేష్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి ఆర్ వరలక్ష్మి, చైల్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ఎస్ నాగామణి, మరిపెడ క్లస్టర్ సీడీపీవో శీరిషా, ఎంపీడీవో గద్దె రేవతి, ఎల్లంపేట సూపర్ వైజర్ శ్రీలత, బాలల సంరక్షణ అధికారి నరేష్, కౌన్సిలర్ రమేష్, చైల్ లైన్ సూపర్ వైజర్ ప్రభు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ కిషన్ నాయక్, తదితరులున్నారు.

## ప్రాణాలు పోతున్న తాడిచెర్లలో ఆగని అక్రమ మట్టి తవ్వకాలు



మల్హర్, జూన్ 17 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రమైన తాడిచర్ల లోని ఈదుల చెరువు లో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు అక్రమార్కులు జేసిబిలతో రాత్రి పగలు అనే తేడా లేకుండా తవ్వకాలు జరిపి అక్రమ మట్టి రావాణ సాగిస్తూ లక్షలు గడిస్తున్నారు. గ్రామానికి సమీపంలో ఉన్న ఈదుల చెరువుల్లో అక్రమంగా ఇష్టారాజ్యంగా 6 నుండి పది ఫీట్ల మేరకు బారీ గుంతలు తవ్వుతు ఈ మట్టి రవాణా దందాను సాగిస్తున్నారు. ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే సాగుతున్నట్లు ఊరు ఊరంతా ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామానికి సమీపంలో ఉండే ఈ చెరువులో బారీ గుంతలు తీయడం వల్ల వర్షాకాలంలో ఈ గుంతలను గమనించని పశువుల కాపరులు, మత్స్యకారులు, చెరువుల్లో బట్టలు పిండే దోబి కార్మికులు, చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు సైతం తాడిచెర్లలో కో కొల్లలుగా జరిగిన ఉదంతాలు ఉన్నాయి. గత నాలుగు నెలల క్రితం తాడిచర్ల లోని పెంజెరువులో ఇద్దరు అన్నదమ్ములైన చిన్నారులు మృతి చెందిన సంఘటన మర్చిపోక ముందే జేసిబి యజమానులు అడ్డగోలుగా చెరువులను చెరబట్టి తవ్వకాలు జరపడం పై స్థానిక ప్రజలు అధికారుల నిర్లక్ష్యం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువుల్లో అక్రమ గుంతలు తీసే జేసిబి యజమానుల పై సమాచారం ఇచ్చిన కానీ అధికారులు చర్యలకు వెనకాడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ తవ్వకాలు ఆదివారం, సోమవారం సెలవు దినాలు కావడంతో అడ్డు అదుపు లేకుండా సాగుతుంది. ఈ తవ్వకాల పై సోమవారం తహసీల్దార్ రవి కుమార్ ను అడుగగా తమకు తెలియదని ఇరిగేషన్ అధికారులు అనుమతులు ఇచ్చారు కావచ్చు అనే సమాధానం ఇవ్వగా ఇరిగేషన్ ఎస్ఈ ని వివరణ అడుగగా జెసిబి యజమానులను అనుమతులు తీసుకోవాలని అప్పటికే హెచ్చరించినట్లు తెలిపారు. అధికారుల హెచ్చరికలు సైతం లెక్క చేయకుండా జెసిబిలతో తవ్వకాలు జరిపిన విషయం పై చర్యలు ఏ స్థాయిలో ఉంటాయన్నది చూడక తప్పదు.?...

## అంతర్జాతీయ వేద జ్యోతిష సమ్మేళనంకు ఆహ్వానం

### జ్యోతిషవాస్తు బ్రహ్మ శ్రవణ్ శాస్త్రికి దక్కిన అవకాశం

నెక్కొండ, జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య): ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ ఐవిఎఫ్ఎ ఆధ్వర్యంలో ఈనెల 23న న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వేద జ్యోతిష సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన జ్యోతిషవాస్తు బ్రహ్మ బూరుగుపల్లి శ్రావణ్ శాస్త్రికి ఆహ్వానం అందింది. ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ యుఎస్, ఇండియా చార్టర్లు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సమ్మేళనంలో పాల్గొనేందుకు అవకాశం దక్కింది. న్యూఢిల్లీ లోని ప్రఖ్యాత ఇంటర్నేషనల్ హోటల్ రాడిసన్ బ్లూ లో నిర్వహించనున్న ఈ సదస్సుకు దేశ, విదేశాల నుండి వేద జ్యోతిష పండితులు హాజరవుతున్నారు. ఆధునిక సమాజంలో ప్రజలకు ఎదురవుతున్న సవాళ్ల కు జ్యోతిష శాస్త్రం తమ పరిధిలో నూతన పరిష్కారాలు కనుగొనే దిశగా చర్చలు సాగనన్నాయి. హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయంలో 2006-08లో ఎంఏ జ్యోతిష్య శాస్త్రం అభ్యసించిన శ్రవణ్ శాస్త్రి అప్పటినుండి ప్రొఫెషనల్ ఆస్ట్రాలజర్ గా సేవలందిస్తున్నారు..వివాహ సమయం-జ్యోతిష ప్రభావం అనే అంశంపై పరిశోధనాత్మక వ్యాసాన్ని సమర్పించారు. జాతక సమస్యలు -జ్యోతిష్య పరిష్కారాలు (ఆస్ట్రాలజికల్ రెమెడీస్) అనే అంశంపై తర్ఫీదు పొందుతున్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రవణ్ కుమార్ (శ్రవన్ శాస్త్రి) కి తెలంగాణ ప్రాంతం నుంచి ఢిల్లీ సదస్సుకు హాజరవుతున్న నలుగురిలో తనకు ఒక్కరిగా అవకాశం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తనకు ఈ అరుదైన అవకాశం కల్పించడంలో సహకరించిన నిర్వాహకులకు శనివారం శ్రవణ్ పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. న్యూఢిల్లీలో ఈనెల 21 ,22వ తేదీలలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో తమ బృందం పాల్గొననున్నట్లు తెలిపారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 17, మేజర్ న్యూస్ : అటవీ, పర్యావరణ, దేవాదాయ , ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను సోమవారం హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు పి. ప్రావీణ్య, సత్య శారదాదేవిలు ఆర్అండ్ బి అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలు అందచేశారు.ఈ సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రగతికి చేపట్టాల్సిన, అనుసరించాల్సిన కార్యాచరణ ప్రణాళిక పై చర్చించారు.







# త్యాగానికి స్నేహానికి ప్రతీక బక్రీద్

## సర్వ సుందరంగా ముస్తాబైన మసీదులు

నర్సింహులపేట జూన్ 17 సూర్య మేజర్ న్యూస్. త్యాగానికి,స్నేహానికి ప్రతీక బక్రీద్. సర్వ సుందరంగా ముస్తాబైన మసీదులు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేందుక ముస్లింలు సిద్ధమయ్యారు. సోమవారం ఉదయం 6:45 గంటల నుంచి 8:30 వరకు నర్సింహులపేట మసీదులు ఈద్గాహ్లా వద్ద ఈదుల్ అజ్హా ప్రత్యేక నమాజును వేలాదిమంది ముస్లింలు ఆచరించారు.త్యాగానికి ప్రతిరూపమైన బక్రీద్ పండుగలో ఖుర్బానీ చేసేందుకు జిల్లా ముస్లింలు సిద్ధమయ్యారు. నమాజు అనంతరం తమ తహతకు తగ్గట్లు గొర్రెలు వంటి వాటిని ఖుర్బానీ చేసి ఆ మాంసాన్ని పంచిపెట్టేందుకు పూర్తి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగల్లో ముఖ్యమైనది బక్రీద్. ఇబ్రహీం అలైహిస్సలాం ఆయన కుమారుడు ఇస్మాయిల్ అలైహిస్సలాం త్యాగస్మరణే సోమవారం ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఇదుల్ అజ్హా (బక్రీద్)ను జరుపుకుంటుంటారు. ఇస్లామియా క్యాలెండర్ ప్రకారం జిల్హజ్ మాసం 10న ఈ పండుగను జరుపుకుంటారు. అదేరోజు పవిత్ర మక్కా నగరంలో హజ్ కూడా జరుగుతుంది. బక్రీద్ విశిష్టత.బక్రీద్ పండుగను ఈదుల్ అజ్హాగా పేర్కొంటారు. ఖుర్బానీ అంటే సమర్పణ, త్యాగం, బలి అని అర్థం. సుమారు 4వేల ఏళ్ల క్రితం ఇరాక్ దేశంలో పండిత





కుటుంబంలో జన్మించిన దైవ ప్రవక్త హజ్రత్ ఇబ్రహీంకు(సల్లల్లాహు అలైహివసల్లం) ఒకరోజున కల వచ్చింది. ఆ స్వప్నంలో 86 ఏళ్ల వృద్ధాప్యంలో జన్మించిన తన ఏకైక కుమారుడు ఇస్మాయిల్ను ఖుర్బానీ చేయాలని అల్లాహ్ ఆ కలలో ఇబ్రాహీంను ఆదేశించినట్లు కల సారాంశం. అల్లాహ్ ఆదేశానుసారం తన కుమారుడిని బలి ఇవ్వడం కోసం సిద్ధం కాగా అల్లాహ్ దాన్ని స్వీకరించి ఇస్మాయిల్కు బదులు స్వర్గం నుంచి ఓ పొట్టేలు (దుంబా)ను పంపి ఖుర్బానీ చేయడమే ఈ పండుగ ప్రత్యేకత.ఖుర్బానీ ప్రాముఖ్యత.ఇబ్రాహీం త్యాగానికి ప్రతిఫలంగా ప్రాప్తించిన ఈ పండుగను ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఈదుల్ అజ్హా ప్రత్యేక నమాజు అనంతరం ఖుర్బానీ చేస్తారు. ఆర్థికంగా ఉన్నవారు ఒంటరిగా గొర్రె, మేకపోతులను దానం చేస్తారు. మధ్యతరగతి వారు ఏడుగురు కలిసి ఆవును, 13 మంది కలిసి ఒంటెను ఖుర్బానీ చేసి మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒకటి పేదలకు, మరొకటి బంధువులకు ఇస్తారు. ఇంకో వాటాను తమ ఇంటికి ఉపయోగించుకుంటారు అని ముస్లిం పెద్దలు అన్నారు.

## ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం




కన్నాయిగూడెం, జూన్ 17(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఏటూరు గ్రామపంచాయతీ పరిధిలోని సింగారం గ్రామానికి చెందిన ఆలం శ్వేత ఆదివాసీ విద్యార్థిని చదువుపై మక్కువతో కుటుంబ పరిస్థితులు ఆర్థిక పరిస్థితులు సహకరించకున్నా ప్రతిష్టాత్మక నీట్ లలో ఇంటిగ్రేటెడ్ బీఈడీ(బీఎస్సీ, బీఈడీ)చేస్తున్నది. ఆలం శ్వేత కుటుంబం పేద కుటుంబం కావడంతో నీట్ లో కోర్స్ ఫీ, హాస్టల్ ఫీ కట్టలేని పరిస్థితుల్లో చదువుకు దూరమయ్యే అవకాశం ఉందని తెలిసిన కన్నాయిగూడెం సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ 5వేల రూపాయలు మరియు సీఆర్పీఎఫ్ సిబ్బంది ఇచ్చిన 15వేల రూపాయలతో మొత్తం 20వేల రూపాయలను సోమవారం రోజున పోలీస్ స్టేషన్ ఆవరణలో శ్వేతకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనగాంలో బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు



జనగామ జూన్ 17 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కేంద్రమైన జనగామ పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.సోమవారం ప్రార్థనలు నిర్వహించిన అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రవక్త ఇబ్రహీం త్యాగనిరతి,సహనం స్ఫూర్తిగా తెలంగాణ సమాజంలో కలకాలం గంగా,జమునా తెహజీబ్ సంస్కృతి కొనసాగాలని ఆ అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సోదర భావంతో కలిసి మెలిసి,సుఖశాంతులతో జీవించాలని అన్నారు.ఈ ప్రార్థనలలో పలువురు ముస్లిం మతపెద్దలు, పలు రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి



పెద్ద వంగర జూన్ 17సూర్య మేజర్ న్యూస్: నిన్న అనగా 16 జూన్ రాత్రి సుమారు సమయం 10 గంటల సమయంలో అరుణ్ వయసు సుమారు 18 తొర్రూర్ లో ఐటిఐ చదువుతున్నాడు గ్రామం నర్సింగాపురం మండలం కొడకండ్ల చిట్యాల గ్రామంలో వారి ఫ్రెండ్స్ ను కలిసి తిరిగి వెళుతున్న క్రమంలో చిట్యాల మూల మడుపు దగ్గర బైకు అదుపుతప్పి పడిపోవడం తో అతనికి గాయాలయి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు ఈరోజు తెల్లవారుజామున పొలం దగ్గరికి వెళ్లే వాళ్ళు చూసి సమాచారం అందించారు పెదవంగర స్థానిక ఎస్సై వెంటనే ఉదయం అతన్ని పోస్టుమార్టంకు తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## పర్వతాల శివాలయంలో ప్రత్యేక పూజలు



పర్వతగిరి (జూన్ 17) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలోని పర్వతాల శివాలయం ఆలయం లో సోమవారం ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు. ప్రతి నెలలో ఒక సోమవారం రోజున ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు హర్షవర్ధన్ తెలిపారు. ఈవారం అన్నదానం కార్యక్రమం దాతలుగా అంకం శ్యామ్ ఆదండ బిక్షపతి. దొడ్డ రమేష్ ఉన్నారు. పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాలలో నుండి భక్తులు విచ్చేసి దర్శనం చేసుకుని అన్నదానాలో పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇంటికి 100 గుడికి చందా రసీదు పుస్తకాలను వితరణ చేశారు. పర్వతాల శివాలయానికి భక్తునికి అనుసంధానం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వేణుగోపాల్ తెలిపారు. పర్వతాల శివాలయం చుట్టూ ఉన్న గుడిల ప్రాముఖ్యత గూర్చి స్థల పురాణాన్ని పర్వతగిరి ఎంపీటీసీ కమిటీ సభ్యులు మాడుగుల రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చింతల శ్రీనివాస్ దయాకర్ అనుమాండ్ల దేవేందర్ రంగు జనార్దన్ గౌడ్ ఎర్రబెల్లి హరికుమార్ ఆకుల దేవేందర్ కుమారస్వామి రంజిత్ కుమార్ సోమేశ్వరరావు బద్రు నాయక్ సురేష్ మాలోతు శ్రీనివాస్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ సెంటర్‌కు వస్తువుల వితరణ



నర్సంపేట జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని అంగన్వాడీ సెంటర్ 2 లో పిల్లలకు అవసరమైన కుర్చీలు, ఫ్యాన్లు ట్యూబ్ లైట్ ,ఆట వస్తువులతో పాటు పలు రకాల వస్తువులను చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు పెండెం శివానంద్ వితరణ చేశారు. ఈ సందర్భంగా శివానంద్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ కు సహకారం అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి అంగన్వాడి సెంటర్లకు ప్రభుత్వ సహకారాలతో పాటు, దాతల సహకారం కూడా తప్పనిసరి అన్నారు. అంగన్వాడి సెంటర్లకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా మరింత ముందుకు వెళ్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెంటర్ టీచర్ గొర్రె రాధ, పాకాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి, పాలడుగుల రాంబాబు, పుల్లూరి రాజు గౌడ్, గడ్డమీది సతీష్, రామగోని సౌందర్య, హెల్పర్ కవిత తోపాటు అంగన్వాడీ పిల్లలు,తల్లులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చు

## ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి




తాడ్వాయి జూన్ 17మేజర్ న్యూస్ సూర్య: సీసీ కెమె రాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చు అని ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తక్కల్లపాడు గొత్తి కోయ గుంపును సందర్శించి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రజలకు మరింత భద్రత ఉంటుందని సీసీ కెమెరాలు ఏర్పాటులో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు.అనంతరం ప్రతి ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ కర్యక్రమంలో సివిల్,సిఆర్పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల శ్రేయస్సు కోసమే పోలీసులు అహర్నిశలు పని చేస్తారు

## హెడ్ కానిస్టేబుల్ కృష్ణను అభినందించిన ఎస్ఐ సతీష్, మండల ప్రజలు



నర్సింహుల పేట జూన్ 17 సూర్యా మేజర్ న్యూస్: ప్రజల శ్రేయస్ కోసమే పోలీసులు పనిచేస్తారు. హెడ్ కానిస్టేబుల్ కృష్ణను అభినందించిన ఎస్ ఐ సతీష్, పోలీస్ సిబ్బంది, మండల ప్రజలు. పోలీస్ స్టేషన్ కు పుట్టెడు కష్టంతో, దుఃఖంతో న్యాయం చేయమని వచ్చిన వారికీ న్యాయం తో పాటు ప్రేమగా అక్కున చేర్చుకొని మేమున్నామంటూ ధైర్యం నింపి భరోసా కల్పించడం లో మహబూబాబాద్ జిల్లా పోలీసులు ముందుంటారు.అందుకు ఉదాహరణ ఈరోజు నర్సింహుల పేట పోలీస్ స్టేషన్ లో జగిరిన ఈ సంఘటనే మానవత్వానికి మారుపేరు పోలీసులు అన్న సూక్తిని నిలబెట్టుకొని శాంతి భద్రతలు పరిరక్షించి ప్రజలకు సేవ చేయడమే కాదు ప్రేమగా అక్కున చేర్చుకొని గాయపడిన శరీరానికి ప్రధమ చికిత్స చేయడం కూడా తెలుసు అని నిరూపించిన మహబూబాబాద్ జిల్లా నర్సింహుల పేట పోలీసు స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణ పోలీస్ స్టేషన్కు పుట్టెడు దుఃఖంతో కష్టంతో వచ్చిన జాటోత్ పూల్ సింగ్ సన్నాఫ్ బగ్న 60 సంవత్సరాలు గ్రామం వస్రం తండా అనే వ్యక్తి తన పొలం హద్దు విషయం లో ఒక వ్యక్తితో గొడవ జరిగి కాలు కి గాయమైపోలీస్ స్టేషన్ కు న్యాయం చేయమని ఫిర్యాదు ఇవ్వడానికి రాగ కాలుకి గాయం అయ్యి రక్తస్రవం అవుతున్నది గమనించిన హెడ్ కానిస్టేబుల్ కృష్ణ పోలీస్ స్టేషన్ లో అందుబాటులో ఉన్న మెడికల్ కిట్ తీసి బాధితునికి వెంటనే ప్రధమ చికిత్స చేసి ఫిర్యాదు స్వీకరించి ధైర్యం చెప్పి హాస్పిటల్ కు పంపించడం జరిగింది.కృష్ణ చేసిన పనిని చూసి ఎస్.ఐ సత్తిష్ పోలీస్ సిబ్బంది మండల ప్రజలు అభినందించారు.

# కన్నాయిగూడెం మండలంలో ఘనంగా బక్రీద్ వేడుకలు



కన్నాయిగూడెం, జూన్ 17(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామంలో పెట్రోల్ పంపు పక్కన ఈద్గాలో ముస్లింలు బక్రీద్ (ఈద్ ఉల్ అధ్ హ) బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది. అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. ఈద్గాహ్ లో ప్రార్థనలు చేసుకొని ఒకరికొకరు అలయ్ భలాయ్ గా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు రియాజ్, లతీఫ్ పాల్గొన్నారు.



# కోట గుళ్ళలో భూపాలపల్లి డిఎస్పీ దంపతుల పూజలు

గణపురం జూన్ 17 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో నిర్జల ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు విజయ దంపతులు స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. మొదట గణపతి పూజ నందీశ్వర స్వామి వారి పూజ అనంతరం గణపేశ్వరునికి పట్టు వస్త్రాలను సమర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు మటం గంగాధర్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేసి శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు.







# ఘనంగా బక్రీద్ సంబరాలు

## త్యాగానికి ప్రతీక బక్రీద్



పెద్ద వంగర 17సూర్య మేజర్ న్యూస్: ముస్లింల ప్రధాన పండగలు రెండు ఒకటి రంజాన్ రెండవది బక్రీద్. ఈ పండుగకు ఈదుల్.. అజహా, ఈదుజ్జహా, లేక బక్రీద్ అని కూడా అంటారు.బక్రీద్ పండగను ఎందుకు జరుపుకుంటారు. హజ్ యాత్రకొరకు అరబ్ దేశమైన సౌదీ అరేబియాలోని మక్కా నగరానికి చేరుకుని మసీద్ లో ఉన్న కాబా చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి అక్కడ ప్రార్ధనలు చేస్తారు. ఈ మసీద్ కాబా గృహం చుట్టూ ఉంది. ప్రపంచంలోని ముస్లింలందరూ కాబా వైపు తిరిగి నమాజ్ ( ప్రార్ధనలు ) చేస్తారు. దీనినే ఖిబ్లా అని కూడా అంటారు.హజ్ తీర్థయాత్రకు వెళ్ళినవారు మక్కా నుండి మదీనా ( ముహమ్మద్ ప్రవక్త గోరీ ఉన్ననగరం )ను సందర్శిస్తారు. అల్లాహ్ ఆదేశానుసారం ఇబ్రహీం తన ఏకైక పుత్రుడైన ఇస్మాయిల్ను బలి ఇవ్వడానికి సిద్ధమౌతాడు. ఆ సంప్రదాయాన్ని స్మరిస్తూ ముస్లింలు ఈ బక్రీద్ పండుగను జరుపుకుంటారు.

## ఖుర్బాని పరమార్థం ఏమిటి..?



ఖుర్బాని అంటే పేదలకు మాంసాన్ని దానం ఇవ్వడం, త్యాగం అనే అర్థాలు ఉన్నాయి. ఖుర్బాని అంటే సాన్నిధ్యం, సామీప్యం, సమర్పణ, త్యాగం అని కూడా అర్థం. అంటే దైవ సాన్నిధ్యాన్ని పొందడం. దైవానికి సమర్పించడం. దైవం కోసం త్యాగం చేయడం అని భావం. అయితే, ఖుర్బాని ద్వారా రక్త మాంసాలు సమర్పించడం కాదని, రక్తం, ఇవి అల్లాకు చేరవని, భక్తి, పారాయణత హృదయంలో జనించే త్యాగభావం, భయభక్తులు మాత్రమే ఆయనకు చేరుతాయని ముస్లింల భావన. అంతే కాదు.. ప్రాణత్యాగానికైనా వెనుకాడడని ఇదే ఖుర్బాని పరమార్థమని ముస్లిం పెద్దలు కొందరు అంటారు. మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదల ప్రజలకు, రెండో భాగం తమ బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం వినియోగిస్తారు.

## బక్రీద్ పండగ రోజున మటన్ మాత్రమే ...

బక్రీద్ పండుగ సందర్భంగా మటన్ బిర్యానీ, మటన్ కుర్మా, మటన్ కీమా, షీర్ కుర్మా, కీర్ లాంటి వంటకాలను తయారు చేస్తారు.ఇతరత్రా వంటకాలు చేస్తారు. మృతి చెందిన వారి సమాధులను దర్శిస్తారు. సమాధులను అందంగా అలంకరిస్తారు. వారికిష్టమైన దుస్తులు, భోజనం అక్కడ ఉంచుతారు. స్వర్గంలో ఉన్న వారు వాటిని స్వీకరిస్తారని నమ్మకం. అన్ని గుణాల్లోనూ దానగుణమే ఉత్తమోత్తమమైనది. ఆకలి అనేది అందరి సమానమైనది కాబట్టి ఈ పండగకు నిరుపేద కుటుంబాలకు శక్త్యనుసారంగా దానధర్మాలు చేస్తూ కొంత కొంత మందికైన ఆకలి తీర్చగాలిగాం అని సంతృప్తి చెందుతారు. ధర్మం అంటే దానగుణం ముడిపడి ఉన్నదే మానవ ధర్మం. మతం ఏదైనా మానవత్వం గొప్పది.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ కో ఆప్షన్ సభ్యులు ఎండి రెహమాన్



నెల్లికుదురు జూన్17 మేజర్ న్యూస్(సూర్య): బక్రీద్ పండుగ అంటేనే త్యాగానికి ప్రతిక అని,మహమ్మద్ ప్రవర్తబోధించిన సమైక్యత సహోదర భావాన్నిప్రతి ఒక్కరూ పాటించాలని మండల కో ఆప్షన్ సభ్యులు ఎం డి రెహమాన్అన్నారు.సోమవారంమండల కేంద్రంలోని ఈద్గవద్ద సదర్ యాకూబ్ పాషా,మోల్ సాబ్ అబ్దుల్ ముక్తాలీబ్ ఆధ్వర్యంలోనమాజులు నిర్వహించి,బక్రీద్ పండుగను జరుపుకున్నారు.అనంతరం రెహమాన్ మాట్లాడుతూపండుగ రోజు మనకు తోచినంత సహాయంఎదుటివారికి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలోనయాబ్ సదర్ అజ్గర్ అలీ,సిరాజ్, మస్తాన్,ఎండి అప్సర్ పాష,ఎండి మౌలానా,ఎస్కే కాసిం,అబ్దుల్లా,పాషా తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో వైద్యం అందించాలి



## మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు

హనుమకొండ , జూన్ 17, మేజర్ న్యూస్ : వైద్యులు వ్యాపార దృష్టి తో కాకుండా సేవా దృక్పథంతో వైద్యం అందించేందుకు ముందుకు రా వాలని మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు అన్నారు. సోమవారం హనుమ కొండ జిల్లా కేంద్రంలో బంధన్ ఆసుపత్రిని వారు ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు మాట్లాడుతూఉన్నత చదువులు చదువు కొని విదేశాలకు వెళ్ల కుండా స్వంత ప్రాంతం లో ఉన్న త వర్గాలతో పాటు పేదలకు వైద్యం అందించాలన్న ఆశయంతో ఏర్పాటు చేసిన ఆసుపత్రి అందరికి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కార్పొరేట్ వైద్యం అందిం చి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు వెళ్లే అవకాశం లేకుండా వైద్యం అందిం చాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ మోహన్ దాస్, డాక్టర్ సాంబ శివరావు, డాక్టర్ పోలా నటరాజ్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ ఉదయ్ సింగ్, డాక్టర్ తిరుపతి రెడ్డి, డాక్టర్ భీమగాని లక్ష్మీనారా యణ , ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ లక్ష్మణ్, శ్రీవాని, నవీన్ రెడ్డి, ప్రియదర్శిని రెడ్డి, రమేష్ గౌడ్, జయశ్రీ గౌడ్, త్రినాధ్ గౌడ్‌లు మంత్రు లను ఘనంగా సన్మానించారు.





## త్యాగం సహనానికి ప్రతీక బక్రీద్

### పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

పరకాల, జూన్ 17, మేజర్ న్యూస్: త్యాగం , సహనానికి ప్రతీ కగా బక్రీద్ అని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పరకాల పట్టణంలోని ఈద్గా మైదానంలో బక్రీద్ సందర్భంగా మస్లిం సోదరులకు మొలుగూరి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొలుగూరి బిక్షపతి మాట్లాడారు. కార్యక్రమం లో కొయ్యడ శ్రీనివాస్, పావుశెట్టి వెంకటేశ్వర్లు, ఇర్ల చిన్ని, కొలుగూరి రాజేశ్వర్ రావు, చందుపట్ల రఘు, చిన్నాల గోనాథ్, ఒంటేరు శ్రవణ్, ఎండి రంజాన్ అలీ, ఎండి సాధిక్, పబ్బ శ్రీనివాస్, కాం గ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికగా విద్యుత్ ప్రజావాణి

**జీరో విద్యుత్ ప్రమాదాల సంస్థగా తీర్చి దిద్దేందుకు**

**పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాం**

**విద్యుత్ ప్రమాదాలు తగ్గించడానికి ప్రతి ఒక్కరు**

**భద్రత పరమైన చర్యలు తీసుకోవాలి**

**సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి**



పరకాల, జూన్ 17, మేజర్ న్యూస్: వినియోగదారుల సమస్యల పరి ష్కార వేదికగా విద్యుత్ ప్రజావాణి కార్యక్రమమనినార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. సోమవారం పరకాల సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం డి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ , ఈఆర్ఓ , సబ్ డివి జన్ , సెక్షన్ ఆఫీస్‌లలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. టీజీ ఎన్పీడిసిఎల్‌ను జీరో విద్యుత్ ప్రమాదాల సంస్థగా తీర్చి దిద్దేందుకు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు త గ్గించడానికి క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరు విధిగా భద్రత పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగస్తులు భద్రతా పట్ల అత్యంత జాగ్రత్త గా వ్యవహరించాలని అన్నారు. టెక్నికల్ , సర్కిల్ , నోడల్ , సేఫ్టి ఆఫీసర్ , ఓ అండ్ ఎం సిబ్బంది భద్రతా నిబంధులకు లోబడి పని చేస్తున్నారో లేదో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి తెలిపారు. టీజీ ఎన్పీడిసిఎల్ లో తాజా ప్రమాణాల భద్రతా విధానాలతో ఉద్యోగులకు తగు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ సిబ్బందికి అన్ని రకాల భద్రత పరికరాలు హెల్మెట్, గ్లోప్స్ ,, పోర్టబుల్ ఎర్తింగ్ షార్ట్ , సర్క్యూట్ కిట్లు, సేఫ్టి షూస్, ఇన్సులేటెడ్



టూల్స్ , ఓల్టేజ్ డిటెక్టర్ మొదలైనవి అందచేస్తూ వారికి నియమిత కాల వ్యవధిలో సమీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యుత్ ప్రమా దాలను నివారించడానికి ఫీల్ సిబ్బంది నుండి సినియర్ అధికారుల వరకు ఉద్యోగులందరి సమిష్టి కృషి అవసరమని, సమర్థవంతంగా తగ్గించ డానికి అన్ని అంశాలలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం చాల ము ఖ్యమన్నారు. నిరంతర శిక్షణ, భద్రతా పద్దతులను బలోపేతం చేయడం వల్ల సంస్థలోని భద్రతా ప్రమాణాలను పెంచగలిగే సంస్కృతిని తీసుకరా వాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో హనుమకొండ సర్కిల్ సూపెరింటెండ్



ఇంజనీర్ కె. వెంకటరమణ, డిఈ టెక్నికల్ కె. అనిల్ కుమార్, ఏడిఈ దేవేందర్ , ఏఈ సత్యనారాయణ , ఏఏఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# త్యాగానికి ప్రతీక బక్రీద్

## ఎండి జానీ ,ముస్లిం మైనార్టీ జిల్లా కార్యదర్శి



గీసుగొండ జూన్17 మేజర్ న్యూస్(సూర్య): త్యాగానికి, స్నేహానికి ప్రతిక బక్రీద్ పండుగ అని, మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యత సోదర భావాన్ని అందరూ పాటించాలని ముస్లిం మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జానీ అన్నారు. గీసుగొండ మండలం 16వ డివిజన్ జాన్ పాక ఈద్గా లో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎం.డి జానీ మాట్లాడుతూ పండుగ రోజు మనకు తోచినంత సహాయం చేస్తూ,సోదరబావంతో కలిసి ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో మౌలానా హఫీజ్ మొహమ్మద్ ఇమ్రాన్ ఖాద్రి, హఫీజ్ మొహమ్మద్ అలీమోదీన్,షేఖ్ దస్తగిరి,ఎం.డి నజీర్,ఎండి సలీం ,ఎస్.డి సిరాజ్ పాల్గొన్నారు.

## తల్లి ,కొడుకు పై యువతి బంధువులు కత్తులతో దాడి

### ప్రేమ వ్యవహారమే కారణం...పోలీసుల అదుపులో నిందితులు ?



గీసుగొండ జూన్17 మేజర్ న్యూస్ (సూర్య) తల్లి , కొడుకు పై ప్రియురాలు తండ్రి వారి బంధువులు దాడి చేసిన సంఘటన వరంగల్ జిల్లా గీసుగొండ మండలం 16 డివిజన్ కీర్తినగర్ కాలనీలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు,పోలీసులు వివరాల ప్రకారం కీర్తినగర్‌కు చెందిన యూసఫ్ షరీఫ్ కుమార్తె అదే కాలనీలో ఉంటున్న ఆద్నాన్ అలీ కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు.ఈ విషయంపై పలుమార్లు ఇరు కుటుంబాల్లో గొడవ జరిగింది.దీంతో యూసఫ్ షరీఫ్ తన కుటుంబంతో హనుమకొండలో నివాసం ఉంటున్నాడు.కాగా ఆదివారం మధ్యాహ్నం ఆద్నాన్ ఆలీ హనుమకొండ లోని యువతి ఇంటికి ఆమె తో గొడవపడి ఫోన్ తీసుకొని వెళ్ళాడు.విషయం తెలుసుకున్న యువతి కుటుంబ సభ్యులు కీర్తి నగర్ కాలనీకి వచ్చి ఆద్నాన్ ఆలీ, ఆమె తల్లి సమీనా పై మరణాయుధాలతో దాడి చేస్తుండగా వారు కేకలు వేశారు,స్థానికులు గమనించి వెంటనే బాధితులను 108 లో ఎంజిఎంకు తరలించారు. గీసుగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హోంగార్డ్‌ను సన్మానించిన ఉపాధ్యాయులు, తోటిమిత్రులు

సంగెమ్ జూన్ 17 (సూర్య): మండలంలోని మొండ్రాయి గ్రామం జెడ్.పి.హెచ్.ఎస్ 1998-99 పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు.కాగా వరంగల్ మట్టేవాడ పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తు,ఉత్తమ సేవలు అందిస్తున్న మొండ్రాయికి చెందిన యారా రవిని తోటి మిత్రులు సన్మానించారు.





# నిర్జల ఏకాదశి వేళ విశేష పూజలు

నెక్కొండ జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కొలువుదీరిన శివ కేశవులకు నిర్జల ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం విశేష పూజలు జరిగాయి. నిజ్జల ఏకాదశి శ్రీమహావిష్ణువుకు ప్రీతికరం కావడం తోపాటు సోమవారం రావడంతో శివ కేశవులు ఇద్దరూ ప్రత్యేక పూజలు అందు కున్నారు. ఆలయ అర్చకులు బివిఎస్ శాస్త్రి ఆధ్వర్యంలో బ్రహ్మసూత్ర సహిత రామలింగేశ్వరుడికి పంచామృతములతో రుద్ర నమక చమక సహితంగా అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామలింగేశ్వర సేవా సమితి బాధ్యులు గన్నుసత్యం, దొడ్డ విజయ్, మార్త రాజు, దంచనాల రవీంద్ర చారి,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




మల్హర్, జూన్ 17 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మల్లారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2009-10 సంవత్స రంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం మల్లారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నాటి బాల్య స్మృతులు గుర్తు చేసుకుని ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సమ్మేళన కార్యక్రమానికి కృషి చేసిన స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లింగన్నపేట చైతన్య (సన్ని) పర్వవేని సాగర్, చిద్దం కోటేష్,లింగన్నపేట శ్రీను, రాజేష్, హసీనా, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుని మృతి



మల్హర్,జూన్ 17 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని రుద్రారం గ్రామ పరిధిలోని చిగురుపల్లిలో విషాదం చోటు చేసుకుంది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దుద్దిళ్ళ నిశాంత్ వయస్సు 24 అనే యువకుడు తన ఇంటిలో విద్యుత్ మోటారు వైర్లు సరి చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు నిశాంత్ కు ఆరు నెలల క్రితమే వివాహం జరిగినట్లు తెలిపారు. విద్యుత్ షాక్ వల్ల నిశాంత్ మృతి చెందాడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

# నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రావుల హరీష్ రెడ్డి



నెక్కొండ జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి నియమితులయ్యారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న హరీష్ రెడ్డిని చైర్మన్ గా, ఎడ్ల నరేష్ రెడ్డిని వైస్ చైర్మన్‌గా నియమించడంతో పాటు మరో 16 మందిని సభ్యులుగా నియ మిస్తూ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ నుం డి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎంతో కాలంగా ఖాళీగా ఉంటున్న చైర్మన్ పదవి ఎట్టకేలకు భర్తీ కావడం విశేషం. నెక్కొండ మార్కెట్ కమిటీలో చైర్మన్ గా హరీష్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల మైపాల్ రెడ్డి ,బొమ్మర బోయిన రమేష్ లకు డైరెక్టర్లుగా అవకాశం కల్పించారు. అలాగే వ్యాపార , వాణిజ్య వర్గాల నుంచి ఆర్యవైశ్య సంఘం జిల్లా బాధ్యులు దొడ్డ విజయ కుమార్ తాళ్ళూరి నరసింహస్వామి లకు చోటు కల్పించారు.కున్సోతు నిజాం ,జముల సోమయ్య, కొత్తపల్లి రత్నం, దూదిమెట్ల కొమురయ్య, మహమ్మద్ ఖలీల్ ,మామిడ్ల మల్లయ్య, సమ్మెట శ్రీనివాస్, కందిక సుమలత తో పాటు సూరిపల్లి సొసైటీ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ పశుగణాభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, నెక్కొండ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మార్కెట్ కమిటీలో సభ్యులుగా నియమితులైన వారిలో ఉన్నారు.

## మొక్కల సంరక్షణతోనే మానవాళి మనుగడ



నెక్కొండ జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య): మొక్కల సంరక్షణతోనే రాబోయే రోజుల్లో మానవా ళి ముడిపడి ఉందని మన ప్రేమికుడు గ్రీన్ చాలెంజ్ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య ,ఆలయ అర్చకులు అనుముల గోపాల కృష్ణమూర్తి శర్మ లు అన్నా రు. నెక్కొండ మండలం గుండ్లపల్లి శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య జన్మదినం సందర్భంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా అర్చకులు కృష్ణమూర్తి మాట్లాడుతూ మనిషి మనిషిని ప్రేమించడం మానవత్వం, మొక్కలు నాటి చెట్లను పెంచడం దైవత్వంతో సమానమన్నారు. పర్యావరణం పరిరక్షణకు భావితరాలకు ఉపయోగపడే మొక్కలు నాటడం చెట్లను పెంచడం సమ్మయ్య చేసే సేవ ఎనలేనిదని కొనియాడారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బెస్ట్ అవార్డు




ఖానాపూర్ జూన్ 17,మేజర్ సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన ఇరుకు కోటేశ్వరరావు కు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బెస్ట్ అవార్డు ఇచ్చినట్లు వారు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లో రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో పేద ప్రజలకు సహాయం చేయడం, గ్రామాలకు కావాల్సిన వసతులు ఏర్పాటు చేయడం లో తెలంగాణలో వారు అందించిన సేవలకు గుర్తించి ఉత్తమ అవార్డు పొందినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం



## బాధిత కుటుంబాలను పరామర్శించిన ధనసరి సూర్య

మంగపేట, జూన్ 17, సూర్య(మేజర్ న్యూస్): కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటామని రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య అన్నారు. మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన కట్ల కొమరయ్య గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా ఈ విషయం తెలుసుకున్న దనసరి సూర్య సోమవారం కొమరయ్య ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, 20,000 వేల రూపాయలు, యాభై కేజీల బియ్యం అందించి అండగా నిలిచారు. అనంతరం అదే గ్రామానికి చెందిన గందాల రాణి ఇటీవల పాము కాటుతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. వడ్డెర కాలనీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల సమ్మయ్య ప్రమాద వశాత్తు కాలు విరుగగా అయనను పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ తుడి భగవాన్ రెడ్డి, సీతక్క యువసేన మండల అధ్యక్షులు సిద్దబత్తుల జగదీశ్, జిల్లా సీనియర్ నాయకులు చింత పున్నారావ్, వేమా రవి, ఐరెడ్డి సాంబశివ




రెడ్డి, బట్టర్శెట్టి గౌతమ్, నిమ్మల రాంబాబు, చలపతి రావ్, తోట అశోక్, చింత సతీష్, సుధాకర్, వేమా సమ్మరావ్, ఫార్విన్నా, నిమ్మకాయల శ్రీను, పాలాసాని సరళ రాణి, కవిత, ఆది రేణుక, గంగుల శ్రీను, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## గూడూరులో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

గూడూరు జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య) బక్రీద్ పండుగ సందర్భంగా సోమ వారం మండల కేంద్రంలోని పండుగ నమాజ్ ప్రాంగణం (ఈద్గా )లో మండలంలోని ముస్లిం సోదరులంతా కలిసి భక్తిశ్రద్ధలతో నమాజ్ ప్రార్థన చేశారు అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలిం గనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.





## ప్రైవేట్ పాఠశాలలు వద్దు.. ప్రభుత్వ పాఠశాలలు ముద్దు

### ఒగ్గు కథ ద్వారా బడిబాట ప్రచారం: ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్



పరకాల రూరల్ జూన్ 17 మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు అర్థమయ్యే రీతిలో నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఒగ్గు కథ ద్వారా ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తూ, ఒగ్గు కథ చెప్పించడం జరిగింది.ఇప్పుడు ఆ కథ ఉపాధ్యాయ గ్రూపులలో వైరల్ అవుతూ, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, రెండు జతల యూనిఫాం పంపిణీ, మధ్యాహ్న భోజనం, వారానికి మూడుసార్లు గుడ్లు,వారానికి ఒకసారి వెజ్ బిర్యానీ, అహ్లాదకరమైన తరగతి గదులు, విశాలమైన ఆట స్థలం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులచే విద్యాబోధన ఆంగ్ల మధ్యమంలో జరుగుతుందని వారి యొక్క పాట రూపంలో సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా కథ చెప్పడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ తెలిపారు. ఒగ్గు కథ బడిబాట ప్రచారాన్ని, వినూత్న రీతులలో వివిధ పద్ధతుల్లో ప్రచారం చేస్తున్న బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థులు నమోదు చేసే కార్యక్రమాన్ని చేపట్టిన అచ్చ సుదర్శన్ ను పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఫలిత శ్రీహరి, వరంగల్ జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గఫార్, పరకాల మండల శాఖ అధ్యక్షులు మొడెం రాజేందర్ బాబు, ప్రధాన కార్యదర్శి గొల్ల రాజకుమార్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరూ అచ్చ సుదర్శన్ ను అభినందించారు.

## యూటీఎఫ్ అధ్యక్ష పదవికి గజ్జెల్లి రాజు రాజీనామా



స్టేషన్ ఘనపూర్, జూన్ 17, మేజర్ న్యూస్ (సూర్య): యూటీఎఫ్ స్టేషన్ ఘనపూర్ మండలాధ్యక్ష పదవికి అలాగే ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు గజ్జెల్లి రాజు తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఎస్ జీటీ లు ఇన్ సర్వీస్ లో డీఈవోల అనుమతుల తో ఆరు నెలలజీతంనష్టం తో సెలవులు తీసుకుని బీపీఈడి కోర్స్ పూర్తి చేసి ఎస్ఏపీడీ కి కావలసిన అర్హతలు కలిగి ఉన్నారని పేర్కొన్నారు. అలాగే పండిత పోస్టులకు కావాల్సిన అర్హతలు కూడా కలిగియున్నారన్నారు. గత ప్రభుత్వం జారీ చేసి ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న అక్రమ జీవోల ద్వారా సీనియర్ ఎస్ జీటీ ల ప్రమోషన్లలో అన్యాయం జరుగుతుందన్నారు. కనీసం అప్గ్రేడ్ అయిన పోస్టుల్లో కాకుండా అప్గ్రేడ్ కాకముందు ఉన్న ఖాళీ పోస్టులలో అయినా ఉమ్మడి సీనియారిటీ ద్వారా ప్రమోషన్ కల్పిస్తారు అనుకుంటే ఇప్పుడు ఆ పోస్టులు కూడా అప్గ్రేడ్ అయిన పోస్టులతో పాటుగా మొత్తంగా వారికే పోస్టులు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అయినను అర్హత గలవారు లేకుండా పోయి ఆ పోస్టులు కూడా మిగిలిపోతున్నాయని అన్నారు. దీనివలన ఎస్ జీటీ లు శాశ్వతంగా ప్రమోషన్లను కోల్పోతున్నారని వారు మాత్రం క్రాస్ ప్రమోషన్ లు పొందుతున్నారని వ్యాఖ్యానించారు. కావున సీనియర్ ఉపాధ్యాయులకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని ప్రభుత్వానికి, అధికారుల, ఎమ్మెల్సీల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించడంలో విఫలమైనారని తాను భావిస్తున్నానని తెలిపారు. దీనికి కారణం ఎస్ జీటీ లకి ఎమ్మెల్సీ వోట్ లేకపోవడం కారణంగా ఎమ్మెల్సీలకు తమపై చిన్న చూపు ఉందని భావిస్తూ తాను అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు రాజు తెలిపారు.

## నీట్ పరీక్ష పేపర్ అవకతవకల పై విచారణ జరిపించాలి

### ఏఐఎఫ్ డిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్



చెన్నారావుపేట జూన్ 17 (సూర్య మేజర్ న్యూస్): నీట్ పరీక్ష పేపర్ అవకత వకల పై విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఏఐ ఎఫ్ డిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. సోమవారం చెన్నారా వుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యూజీ ప్రవేశ పరీక్ష తీరుపై కేంద్ర ప్రభుత్వం లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేశారని ఓవైపు మార్కుల గందరగోళం మరోవైపు పేపర్ లీకేజీలు జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం పద్ధతి కాదన్నారు.పేపర్ లీకేజీలు చేస్తున్న వారిపై విచారణ చేపట్టి బాధితులను వెంటనే శిక్షించాలని కష్టపడి చదివిన విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరంగా ఉందని అన్నారు.కష్టపడి చదివే తమ పిల్లలు డాక్టర్ కావాలని కలలు కన్న తల్లిదండ్రుల ఆశలు ఆడి ఆశలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.బిహార్, గుజరాత్ లలో పేపర్ లీకేజీలు అంటూ వార్త ప్రసారాలు అవుతున్న ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎప్పుడు లేని విధంగా నీట్ ఎగ్జామ్ లో ఏకంగా 67 మంది కి ఫస్ట్ ర్యాంకు రావడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ఒకే సెంటర్ నుంచి 8 మంది విద్యార్థులు ఏకంగా 720 మార్కులు సాధించడం చూస్తే పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో అర్థం అవుతుందని అన్నారు. ఒకే సెంటర్లో ఇంతమంది విద్యార్థులు పెద్ద మొత్తంలో మార్కులు రావడం ఎలా సాధ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని పేద మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని ఈ ఘటనకు కారకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట

## అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

## ఈద్గాలో మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక ప్రార్థనలు

వరంగల్ టౌన్, జూన్ 17, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ముస్లీం, మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని వరంగల్ నగరంలోని బొక్కల గడ్డ, ఖిలా వరంగల్, ఎల్బీ నగర్, మట్టేవాడ, మిల్స్ కాలనీ ఈద్గాలతో నిర్వహించిన ప్రార్థనా కార్యక్రమాల్లో మంత్రి సురేఖ తో కలిసి వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యురాలిగా భావించి తనను ఈద్గా ప్రార్థన కార్యక్రమా లకు అహ్వానించిన ముస్లీం మత పెద్ద లకు, ఈద్గా కమిటీ సభ్యులకు మంత్రి సురేఖ ధన్యవాదాలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు, మస్లీం సోదర సోదరీణులు





తనను ఆదరించి గెలిపించడం వల్లనే తాను మంత్రి హోదాలో కార్యక్రమాల కు వచ్చినట్లు చెప్పారు. మైనార్టిలకు దివం గత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయంలో తెచ్చిన రిజర్వేషన్ వల్ల ఎందరో ముస్లీం ల జీవితాలు బాగుపడ్డాయని తెలిపారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లో ముస్లీం మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పునరంకితమైందని చెప్పారు. పలు రంగాల్లో ముస్లీంలు ఎదుర్కొంటున్న సమస్యల ను సీఎం రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుక పోయి పరిష్కరించేందుకు శాయ శక్తలా కృషి చేస్తానని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అనంతరం వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ భక్తికి, త్యాగానికి బక్రీద్ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. బక్రీద్ పండుగ జీవితంలో ఎదురయ్యే సమస్యలను వెరవకుండా దేవుని పై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తున్నదన్నారు. అల్లా దీవెనలతో ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండాలని కోరారు. వరంగల్ పార్లమెంట్ ప రిధిలోని ఈద్గాల అభివృద్ధికి కృషి చేస్తానని డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజ య్య, ముస్లీం మత పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





## చిన్నారి సాన్విని ఆశీర్వదించిన బీఆర్ఎస్ నేతలు

పరకాల, జూన్ 17, మేజర్ న్యూస్: పరకాల బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి మనవరాలు సాన్వి మొదటి పుట్టిన రోజు వేడుకలు సోమవారం నిర్వహిం చగా వేడుక లకు రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, కుంకుమేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు గొర్రె స్రవంతి రాజు, సాయి తిరుపతి రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు దుంపేటి నాగరాజు, ఏకు సుభాష్, యూత్ నాయకులు ఇంగిలి వీరేష్, నాగుర్ల యువ సేన నాయకులు రాకేష్ లు హాజరై సాన్వి ని ఆశీర్వదించారు. వారి బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్న కలెక్టర్ పి. ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 17, మేజర్ న్యూస్ : శ్రీ భద్రకాళి అమ్మ వారిని సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య దర్శిం చుకొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన పి.ప్రావీణ్య ఆలయాన్ని సంద ర్శించారు. ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ ప్రావీణ్య కు ఆలయ ఈఓ శేషు భారతి , ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు పూర్వకుంభం , వేద స్వస్తి మంగళ వాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా గోశా





లలో గో ప్రదక్షణ జరిపి అనంతరం వల్లభ గణపతి ని దర్శించి ఆల యంలో అమ్మ వారికి ప్రదక్షిణ చేసి అమ్మ వారికి కలెక్టర్ ప్రావీణ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం కలెక్టర్ ప్రావీణ్య కు ఆలయ మహా మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, వేద పండితులు ప్రదీప్ కుమార్ శర్మ, అర్చకులు సురేష్ శర్మలు మహదాశీర్వ చనం జరిపి అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదములు అందచేశారు. కార్యక్రమంలో హనుమకొండ తహశీల్దార్ విజయ కుమార్ ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

### పరకాల మున్సిపల్ చైర్ పర్సస్ సోదా అనిత రామకృష్ణ

పరకాల, జూన్ 17, మేజర్ న్యూస్: త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా పరకాల పట్టణంలోని ఈద్గాలో జరిగిన ముస్లింల సామూహిక ప్రార్థనలో పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, నల్లెల్ల జ్యోతి అనిల్, పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం, ఏకు రాజు, ఎండి రంజాన్ అలీ, ఈర్ల చిన్న, సాబీర్ తదితరులు పాల్గొన్నారు.



# త్యాగం,భక్తి, విశ్వాసానికి ప్రతీక బక్రీద్ పండుగ

## మాజీ ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘనపూర్, జూన్17,మేజర్ న్యూస్(సూర్య): బక్రీద్ పండుగను పురస్కరించుకుని సోమవారం జనగామ జిల్లా స్టేషన్ ఘణపూర్ డివిజన్ కేంద్రం లోని ఈద్గాలో ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన నమాజ్ (ప్రార్థన) లో మాజీ ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో అలాయ్ బలాయ్ తీసుకుని వారికి బక్రీద్ పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ ఈ పండుగ జీవిత సత్యాలను తెలియ చేస్తుందని మనిషి తన జీవన గమనాలలోఎన్నోపరీక్షలు ఎదురుకోవాల్సి ఉంటుందన్నారు.వాటిని తట్టుకుంటూసత్యంకోసం సిద్ధంగా నిలబడిఅందు కోసం. అవసరమైతే త్యాగానికి సిద్ధపడితేనే సత్య ఫలితాలు అందుతాయని తెలిపారు ఇస్లాంను విశ్వసించే ప్రతి ఒక్కరికి ఆయన బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎండి దస్తగిరి,మహమూద్ అలీ, మండల కోఆప్షన్ సభ్యుడు మహిపాసా, మీర్జా రహీమ్ భేగ్,ఖలీమ్ పాషా,



అలీ,కమరుద్దీన్, ఖాజామోహినుద్దీన్,యాకుబ్ పాషా,జానీమియా తదితరులు పాల్గొన్నారు.



# మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలి

## ఏకు శంకర్ మాదిగ

పరకాల రూరల్ జూలై 17 మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నడికుడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మండల కన్వీనర్ సంఘాల సుమన్ మాదిగ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఓరుగల్లు గడ్డమీద జులై 7న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ 30 వ వసంతాల సంబరాల ను పురస్కరించుకొని మాదిగ మహాజన కవాత్ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ నాయకులు విజయవంతం చేయాలని వారు అన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నడి కూడ నూతన గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షుడిగా దుప్పటి శ్రీకాంత్ మాదిగ . అధికార ప్రతినిధిగా కొమ్ము అఖిల్ మాదిగ.ఉపాధ్యక్షులుగా దుప్పటి కరుణాకర్ దుప్పటి భాస్కర్ మాదిగ.ప్రధాన కార్యదర్శిగా దుప్పటి సుమన్ మాదిగ. కార్యదర్శిగా దుప్పటి రాజు మాదిగ . ప్రచార కార్యదర్శిగా దుప్పటి రమేష్ మాదిగ.కోశాధికారిగా నేరెళ్ల అరుణ్ కుమార్ మాదిగ. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నడి కూడ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ప్రజావాణి






పరకాల రూరల్ జూన్ 17 మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నడికూడ మండల కేంద్రంలోని 32/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో మండల ఏఈ.విశ్వ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజావాణి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో విద్యుత్ వినియోగ దారులు, రైతులు, వారి సమస్య లను ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు స్థానిక సబ్ ఇంజనీర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.దీని ద్వారా విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో లైన్ ఇన్స్పెక్టర్ మల్లయ్య, విద్యుత్ సిబ్బంది రాజ్ కుమార్, శ్రీనివాస్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కపుల్స్ క్లబ్‌తో సమాజానికి మేలు



మహబూబాబాద్, రూరల్, జూన్ 17,మేజర్ న్యూస్ (సూర్య): వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాస్ అధ్యక్షతన డాన్ టూ డెస్క్ కార్యక్రమాలలో భాగంగా అను నిత్యం రోడ్డుపై వ్యాపారం చేసుకునే నిరుపేదలకు గొడుగులు అందించడం జరిగింది అలాగే ఇటీవల కాలంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి 10/10 జీపీఏ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు సన్మానం చేసి మెమొంటోను అందజేసి అభినందించారు నిరుపేద విద్యార్థులకు నోటు బుక్స్ లు కూడా అందించి ప్రోత్సహించారు ఇటీవల కాలంలో పట్టణ కేంద్రానికి చెందిన పల్లపోతుల సీతమ్మ ప్రకృతి వైపరీత్యాలకు తన గృహం శిదిలావస్థ లోకి చేరగా ఆమె గృహ నిర్మాణానికి వాసవి కపుల్స్ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వం చాటుకున్నారు ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ గార్లపాటి బ్రహ్మానందం మాట్లాడుతూ మాలే యోగేశ్వరరావు ఆధ్వర్యంలో వాసవి క్లబ్ సేవలు నిరుపేదలందరికీ అందుతున్నందుకు ఆయన అభినందించారు అలాగే ఎన్నో సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో ఉన్న అర్హత గల వారందరికీ ఏదో ఒక రూపాన వాసవి క్లబ్ సేవ చేస్తున్న ఉందని ఆయన అన్నారు అలాగే వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ మాలే యోగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి జిల్లా కేంద్రంలో పలు పాఠశాలలో





మహనీయుల విగ్రహాలు వృద్ధాశ్రమాలలో ఆర్థిక సహాయాలు నిరుపేదలకు నిత్యవసర వస్తువులు చిరు వ్యాపారులకు గొడుగులు పేద విద్యార్థిని విద్యార్థులకు నోట్ పుస్తకాలు వార్షిక పరీక్షలలో అత్యధిక ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానాలు ఎన్నో నిర్వహించినట్లు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ వంగవీటి భద్రయ్య గుమ్మడవెల్లి నారాయణ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్స్ ఇమ్మడి కృష్ణమూర్తి బొల్లం శ్రీనివాస్ వల్లాల రమేష్ క్లబ్బు ప్రధాన కార్యదర్శి జంగాల సదాశివుడు కోశాధికారి మాలే నవీన్ మరియు క్లబ్ సభ్యులు మాలే శ్రవణ్, పల్లపోతుల లక్ష్మీనారాయణ,నాళ్ళ వేణుగోపాల్ ,మాలే లక్ష్మణ్ .నవీన్.మంగపతి, విజయ్ పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్



డోర్నకల్ జూన్ 17 మేజర్ న్యూస్ (సూర్య): మనిషిలోని స్వార్థం,అసూయ, రాగద్వేషాలు విడిచిపెట్టి త్యాగనిరతిని విశ్వవ్యాప్తి చేయడమే బక్రీద్ పండుగ అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకొనే పండగ బక్రీద్.బక్రీద్ సందర్భంగా పట్టణంలోని ఈద్ గాహ్ లో పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు ఈద్ నమాజ్ ను ఆచరించడం జరిగింది.త్యాగానికి ప్రతీక బక్రీద్ ఇస్లాం క్యాలెండర్లోని బక్రీద్ మాసంలో 11వ రోజున ఈ పండగను జరుపుకోవడం ఆనవాయితీ. సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతల నుంచి జనవాళిని జాగృతపరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అల్లాహ్ ప్రవక్తల్ని పంపినట్లు ముస్లింల ఆరాధ్యగ్రంథం దివ్యఖురాన్ చెబుతోంది. వారిలో ఒకరు ప్రవక్త హజరత్ ఇబ్రహీం. ప్రవక్తల్లోని విశ్వాసాన్ని కూడా గ్రహించేందుకు అల్లాహ్ అనేక పరీక్షలతో పరీక్షించేవారు.ఈ క్రమంలోనే హజరత్ ఇబ్రహీం, ఆయన సతీమణి హజీరాలకు వారి వృద్ధాప్యంలో అల్లాహ్ వారికి సంతానప్రాప్తి కలిగించారు. లేక లేక జన్మించిన తమ కుమారుడు ఇస్మాయిల్ను వృద్ధ దంపతులు అల్లారుముద్దుగా పెంచుకుంటున్న తరుణంలో ఒక రోజు రాత్రి ఇబ్రహీం తమ కుమారుడు ఇస్మాయిల్ను అల్లాహ్ పేర బలిదానం చేస్తున్నట్లు కలగంటారు. దీంతో అల్లాహ్ తన కుమారుడిని బలిదానం కోరుకుంటున్నారని గ్రహించిన ఇబ్రహీం తన కుమారుడు ఇస్మాయిల్ను బలిదానం (ఖుర్బానీ) ఇచ్చేందుకు సిద్ధపడ్డారు. తండ్రి అంతరంగాన్ని గమనించిన కుమారుడు ఇస్మాయిల్ కూడా అల్లాహ్ మార్గంలో బలయ్యేందుకు సిద్ధపడ్డారు. బలి ఇచ్చే సమయంలో పుత్రవాత్సల్యం అడ్డువస్తే. తనకు బలి ఇవ్వకుండా తన తండ్రి వెనకడుగు వేస్తే, అల్లాహ్తో విశ్వాసఘాతకుడిగా నిలవకుండా, కళ్లకు గంతలతో తనను బలిఇవ్వమంటూ తండ్రికి సూచిస్తారు. ఆ మేరకు అల్లాహ్ నామస్మరణతో తన కుమారుడిని బలి ఇచ్చేందుకు గొంతుపై కత్తిపెట్టిన క్షణంలో త్యాగ నిరతికి మెచ్చిన అల్లాహ్ ఆఖరు క్షణంలో అల్లాహ్ ఇస్మాయిల్ను తప్పించి అదే స్థానంలో ఒక దుంబా (పొట్టేలు) ను ప్రత్యక్ష పరుస్తారు. దీందో పొట్టేలు గొంతు తెగి అల్లాహ్మార్గంలో అది ఖుర్బాన్ అవుతుంది.ఇబ్రాం త్యాగనిరతిని మెచ్చిన అల్లాహ్ ఆరోజు నుంచి ఈదుల్ అజ్ హా (బక్రీద్) పండగను జంతు బలి ఇవ్వాలనీ, ఈ విధానాన్ని ప్రళయం వరకు కొనసాగించాలనీ, నిర్దేశించినట్లు ఇస్లాం చెబుతోందని తెలిపారు.

## బాధిత కుటుంబానికి చేయూత


### నిత్యవసర సరుకులు అందజేసిన కౌన్సిలర్ పూర్ణ చారి



పరకాల రూరల్ జూన్ 17 మేజర్ న్యూస్: పరకాల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన దళిత పేద కుటుంబానికి చెందిన మంగళపల్లి మహేష్ వారి భార్య శైలజ వయస్సు 36 ఆర్థిక పరిస్థితి బాగా లేక అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడం జరిగింది. మృతురాలికి ఇద్దరు చిన్నపిల్లలు కలరు. మృతురాలి కుటుంబానికి చేతన అందించాలని మానవతా దృక్పథంతో పరకాల పురపాలక సంఘం తొమ్మిదో వార్డు కౌన్సిలర్ పూర్ణ చారి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. నిరుపేద కుటుంబానికి ఎవరైనా ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ముష్క దేవేందర్, వడ్ల మొగిలి, పుట్ట రవీందర్, మోత్కూరి మహేందర్, పుట్ట నరేష్, చందుపట్ల వెంకటరెడ్డి,చెల్పూరి రాజు, కందికొండ రాజు, పల్లెబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు,

## రైతులకు రూ. 2లక్షల రుణమాఫీలో షరతులు వద్దు

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



చిట్యాల జూన్ 17 మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణ మాఫీ లో ఎలాంటి షరతు లేకుండా తక్షణమే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండలం కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి అమలు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు చేయడంలో మాత్రం ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుందని తక్షణమే ముఖ్య మంత్రి రైతులకు క్రాప్ లోను ఏక కాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.



## అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

చెన్నారావుపేట జూన్ 17 (సూర్య మేజర్ న్యూస్): ముస్లింలకు అతి పవిత్రమైన బక్రీద్ పండుగ (ఈదుల్ జుహ) వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాలలో ఉన్న ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్దకు చేరుకున్నారు. అనంతరం మత పెద్దలు ఖురాన్ లోని ప్రవచనాలను ఉపదేశించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. తదనంతరం ముస్లింలు తమ ఆరాధ్య దైవమైన అల్లాను స్మరించుకుంటూ సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేక నమాజ్ ను చేశారు. అనంతరం చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరినొకరు ఆ లింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సాయంత్రం వేళలో గొర్రెలు, మేకలను బలిచ్చి కుర్బాని మాంసాన్ని పేదలకు, బంధువులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సంఘం మండల అధ్యక్షులు మహమ్మద్ అయ్యుం, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ గఫార్, వహీద్, జావీద్, ఇజాజ్ అహ్మద్, మహమ్మద్ ఖయాజ్, హయాజ్, అంకూస్, భాష, యాకూబ్ పాషా, రజాక్, ఫయాజ్, అన్వర్, నిజాం, షరీఫ్, బషీర్, బబ్లు, హాజీ పాషా, సమీర్, వసీం అక్రమ్, అక్రమ్ పాషా, కుర్బాన్, రఫీ, రంజాన్, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి పరామర్శ



చెన్నారావుపేట జూన్ 17 (సూర్య మేజర్ న్యూస్): గీత కార్మికుడిని జల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు గంధం భాస్కర్, ప్రధాన కార్యదర్శి అంబాల క్రాంతి, గౌరవ సలహాదారులు మెరుగు బాబు, వెంకన్నలు పరామర్శించారు. ఇదే గ్రామానికి చెందిన గీత కార్మికుడు మెరుగు సంపత్ తాటి చెట్టు పై నుండి జారిపడి తీవ్ర గాయాల పాలయ్యాడు. అతడు ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయాన్ని తెలుసుకున్న వారు సోమవారం పరామర్శించారు. గీత కార్మికుడు సంపత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వారు కోరారు.

# వాసవి క్లబ్ సేవలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు

### తొర్రూరు బాలికల ప్రభుత్వ పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీ,విగ్రహ,ఆవిష్కరణ

### వాసవి క్లబ్ అధ్యక్షులు బిజ్జాల.అనిల్ కుమార్

తొర్రూరు జూన్.17.మెజట్ న్యూస్ (సూర్య): తొర్రూరు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ శ్రీనివాస. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు చేస్తున్న సేవలు ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు లభిస్తుంది అని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ ట్రెజరర్ శ్రీనాథ్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో డాన్ టు డస్క్. సూర్యోదయం నుండి,సూర్యాస్తమయం,వరకు,నిర్వహించిన సేవా కార్యక్ర మంలో పాల్గొని మాట్లాడారు మొదట వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూ జలు నిర్వహించి 20 కుర్చీల ను ఆలయానికి వితరణ చేపట్టారు పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో గాంధీ విగ్రహ ఆవిష్కరణ. వీధి వ్యాపారులకు పదిమందికి గొడుగుల వితరణ . చిరు వ్యాపారులకు 5 గురికీ తోపుడుబండ్ల వితరణ. పోలీసులకు టవల్స్. మాస్కులు పంపిణీ. 10 మంది వృద్దులకు చేతి కర్రల పంపిణీ తాము మరణించిన అనంతరం ఆర్గాన్ డొనేట్ చేసేవారి నుండి పత్రాల సేకరణ. గోశాలలో దానవీతరణ ప్రభుత్వ పాఠశాల లకు వాటర్ ట్యాంక్ లో వితరణ సేవ కార్యక్రమాలు చేపట్టారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు ఇంటర్నేషనల్ స్థాయిలో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఆర్యవైశ్యులు సేవే పరమావధిగా సేవ చేయడం అభినందన ఏమని కొనియాడారు ఈ ప్రాంతంలో ఉండే వారికి






స్థానికులు సేవ చేస్తే ఎంతో గుర్తింపు ఉంటుందని ప్రతి ఒక్కరు సేవ చేయడం అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ ఉమ్మడవెల్లి నారాయణ కే సి ఎఫ్ గోల్డెన్ రీజియన్ చైర్ పర్సన్. పొద్దుటూరి గౌరీ శంకర్. వాసవి క్లబ్ తొర్రూరు అధ్యక్షులు బిజ్జాల.అనిల్ కుమార్. కార్యదర్శి చౌడవరపు రాము కోశాధికారి వల్లపు మధు వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు దారం గాయత్రి. వాసవి సరస్వతి క్లబ్ అధ్యక్షుడు మచ్చ సోమయ్య. వాసవి సిల్వర్ స్టార్ అధ్యక్షులు మచ్చ సురేష్. వాసవి చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు సాయి తేజ. వాసవి క్లబుల్స్ అధ్యక్షులు లింగమూర్తి. క్లబ్ సభ్యులు. రామ్మూర్తి. చిదురాల రవి చిదర మహేష్ యిమ్మడి .రాంబాబు మంచినీళ్ళ నవీన్. అఖిల్ నిఖిల్ వాసవి క్లబ్,సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.